జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

ఆదివారం 7-9-2025 పేజీలు : 9

## ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**మర్రిమడ్ల నందు గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ను ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి**






**కోనరావుపేట: సెప్టెంబర్.06(ప్రజా జ్యోతి):** ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కొనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి స్థాయిలో నేడు కొనరావు పేట మండలంలో జరుగుతున్న ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తక్కువ సమయంలో క్రీడ పోటీల నిర్వహణకు మంచి ఏర్పాటు చేసిన అధికారులను సిబ్బందిని మంత్రి అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నేడు 1200 మంది పైగా విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నాయని అన్నారు . ఇండోర్ ఔట్ డోర్ క్రీడా పోటీలను ప్రణాళిక ప్రకారం పక్కగా నిర్వహించాలని అన్నారు. పిల్లలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా క్రీడా పోటీలు నిర్వహించాలని అన్నారు. నిబంధనలు ప్రకారం పోటీలు నిర్వహించాలని తెలిపారు ఏకలవ్య పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని , తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత 740 కోట్ల రూపాయలు గిరిజన గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేశామని అన్నారు.

మిగతా 6లో...

## పట్టణాలలో పాలన సమర్ధవంతంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



## ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

**కలెక్టర్ సత్యప్రసాద్**



**కొడిమ్యాల,సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటి స్తూ,సీజనల్ వ్యా ధులపై అప్రమత్తంగా ఉండాలని కలె క్టర్ సత్య ప్రసాద్ సూచించారు.

మిగతా 9లో...

## కరీంనగర్,ప్యారిస్ లేన్ కరెన్సీ వినాయక నిమజ్జనం





**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి)** కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్, ప్యారిస్ లేన్‌లో ఉమాపుత్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మహా గణపతి నవరాత్రి ఉత్సవాలు శనివారం నాడు గణపతి నిమజ్జనంతో ఘనంగా ముగిశాయి.ఆగస్టు 27వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలు భక్తి శోభతో కొనసాగి, ప్రతి రోజు ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక వినోదాలతో భక్తులను అలరించాయి. తొలి రోజు గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రవచనాలు జరిగి భక్తి వాతావరణాన్ని నింపాయి. కుటుంబ సభ్యులతో పూజలు, లక్ష యాభై వేల గాజాలతో అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ముఖ్యంగా ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం సుమారు 50 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో చేసిన గణపతి అలంకరణను చూడటానికి భక్తులు తండోప తండాలుగా తరలివచ్చారు. కరెన్సీతో చేసిన ఈ అద్భుత శోభ భక్తులను ఎంతో అలరించింది.ఉత్సవాల భాగంగా శివాభిషేకం, స్పటిక లింగాల పూజలు, గంగాభిషేకం, పల్లకి సేవ, తిరువీధి ఉత్సవం, అన్నప్రసాదం వంటి విశేష కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి ఆశీర్వాదాలు పొందారు. శనివారం నాడు గణపతి నిమజ్జనం శోభాయాత్ర రూపంలో వైభవంగా జరగగా, మంగళవాద్యాలు, భక్తిగీతాలు, నృత్యాలతో ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. చివరగా భక్తుల నినాదాల మధ్య గణపతి నిమ జ్జనం జరిపి ఉత్సవాలకు ముగింపు పలికారు. ఉమాపుత్ర ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోట సతీష్ కుమార్ మాట్లాడుతూ. గణపతి నవరాత్రి ఉత్సవాలు కరీంనగర్ పట్టణానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చాయన్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని గణపతి ఆశీస్సులు పొందడం మా అదృష్టం" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌరీశెట్టి రవి కుమార్, మేనేని సందీప్ రావు,వెంకటేశం, లక్ష్మణ్ రాజు, శ్రీనివాస్ రెడ్డి,రాములు, ఉమా పుత్ర ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలుపండి

**ఎంపీడీఓ స్వరూప**

**కొడిమ్యాల,సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి):**ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీఓ స్వరూప అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పిటిసి,ఎంపిటిసి ఎలక్షన్లకు సంబంధించి ఓటరు జాబితా,పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన సమాచారాన్ని నోటీస్ బోర్డులపై ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. నోటీసు బోర్డులో ప్రచురణ చేసిన ఫొటో ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలుంటే ఈ నెల 8 వరకు కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలుపాలని పేర్కొన్నారు.అదేరోజు వివిధ రాజకీయ పార్టీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంకటేష్,పిఆర్ఏఈ చంద్రశేఖర్,సీనియర్ సహాయకులు సురేష్,తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా ఉపయోగంపై రైతులకు అవగాహన

**కొడిమ్యాల,సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి):**నానో యూరియా ఉపయోగంపై కొడిమ్యాల మండల వ్యవసాయాధికారి జ్యోతి రైతులకు అవగాహన కల్పించారు.శనివారం మండలంలోని గౌరాపూర్ గ్రామంలో నానో యూరియా గురించి రైతులకు వివరించారు.నానో యూరియా వల్ల నేల,నీటి కాలుష్యం తగ్గుతుందని, సుస్థిర వ్యవసాయానికి తోడ్పడుతుందని తెలిపారు.నానో టెక్నాలజీ అనేది సైన్స్,ఇంజినీరింగ్ కలబోత అన్నారు.పరిమాణము మారదు కాని ఉపరితల వైశాల్యం పెరుగుతుందన్నారు. ఎక్కువ ఉపరితల వైశాల్యం అంటే ఆకు ఉపరితలంపై ఎక్కువ చర్య అని, దీనివల్ల ఎక్కువ పీల్చుకోవడం (శోషణ) జరుగుతుందన్నారు. వ్యవసాయంలో నానో టెక్నాలజీ సాంప్రదాయ ఎరువుల స్థానాన్ని భర్తీ చేస్తుందని తెలిపారు. దీంతో మెరుగైన పంట ఉత్పాదకత లభిస్తుందన్నారు. నానో యూరియాను రెండుసార్లు పై పాటుగా పిచికారి చేయాలన్నారు. ఒక ఎకరానికి అర లీటరు సరిపోతుందని, సాంప్రదాయ యూరియాతో పోల్చినా నానో యూరియా చాలా సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు.చిన్న సన్నకారు రైతులకు ఇది ఆర్థికంగా లాభదాయకమని,నానో యూరియా వాడేటప్పుడు వ్యవసాయ నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ రవీందర్ రెడ్డి తన వరిపొలంలో డ్రోన్ సహాయంతో నానో యూరియా 18 ఎకరాలకు స్ప్రే చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేష్,రైతులు పాల్గొన్నారు.



# లక్ష్మినరసింహ స్వామివారికి లడ్డోత్సవం


**జగిత్యాల టౌన్, సెప్టెంబర్06, ప్రజాజ్యోతి:**జగిత్యాల పట్టణంలో పూరనిపేట లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో మూల విరాట్ కు సుమారు ఐదు కిలోలతో తయారు. చేసిన లడ్డును స్వామి వారికి లడ్డును తొడుగు గా అమర్చి భక్తులకు దర్శనము ఇచ్చారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదా వితరణ చేశారు.



# ఆరోగ్యం వ్యాపారం కాదు, యువత కళ్లలో నైతిక వైద్యం జ్వాలలు రగలాలి!

**నాటి కాలంలో వైద్యులు రోగి వద్దకు చేరగానే నాడి పట్టి శరీరంలో ఏ వ్యాధిఉందోసులభంగా నిర్ధారించేవారు.**

**నేటి కాలంలో వైద్యులు టెస్టులు పేరుతో రోగుల జేబును ఖాళీ చేస్తూనే ఉన్నా చివరికి వ్యాధినిఖచ్చితంగాగుర్తించలేకపోతున్నారు**



**జగిత్యాల,సెప్టెంబర్ 06, ప్రజాజ్యోతి:**
నేటి కాలంలో మనిషి ప్రాణం మించిన విలువ ఈ భూమ్మీద మరొకటి లేదు కానీనేటిసమాజంలో ప్రాణం కన్నా డబ్బుకే ప్రాధాన్యం ఎక్కువవుతోంది ఒకప్పుడు ఆసుపత్రి అనగానే ప్రజలకు నమ్మకం, ఆదరణ, సేవ గుర్తుకు వచ్చేవి ఇప్పుడు ఆసుపత్రి పేరు వినగానే ప్రజలకు భయం, ఖర్చు, బిల్లులు,దోపిడీగుర్తుకువస్తున్నాయి నిజమైన సేవామూర్తుల ఆలయాలుగా నిలవాల్సిన వైద్యశాలలు వ్యాపార కేంద్రాలుగా మారిపోవడం మానవత్వానికి మచ్చ నాటి కాలంలో వైద్యులు రోగి వద్దకు చేరగానే నాడి పట్టి ఆయన శరీరంలో ఏ వ్యాధి ఉందో సులభంగా నిర్ధారించేవారు. అనుభవం, జ్ఞానం, కరుణ, సేవా దృక్పథం వారి చేతుల్లో ఉండేది. పరీక్షల పేర్లు యంత్రాలు యంత్రాలపై ఆధారపడకుండా రోగి శరీరభాషను పలుకులను నాడి స్పందనను బట్టి రోగం ఏమిటో గుర్తించితగినచికిత్సఅందించేవారు కానీ నేటి యుగంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది వైద్యులు టెస్టులు పేరుతో రోగుల జేబును ఖాళీ చేస్తూనే ఉన్నా చివరికి వ్యాధినిఖచ్చితంగాగుర్తించలేకపోతున్నారు సేవ దృక్పథం కంటే సంపాదనే లక్ష్యంగా మారిపోవడంతో ఒక వైద్యుని బాధ్యత ప్రాణరక్షణగా కాకుండా లాభార్జనగా మారిపోయింది.మన దేశ రాజ్యాంగం ప్రతి పౌరునికి జీవనహక్కును కల్పించింది. జీవనహక్కు అంటే కేవలం శ్వాసించడం మాత్రమే కాదు గౌరవప్రదంగా, ఆరోగ్యవంతంగా జీవించడంకూడా సుప్రీంన్యాయస్థానం అనేక తీర్పులలో ప్రజల ఆరోగ్యం జీవనహక్కులో భాగమేనని స్పష్టం చేసింది అలాగే రాజ్యాంగంలోని నలభై ఏడు అధికరణం ప్రకారం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం శ్రేయస్సు పెంపొందించడం ప్రభుత్వం మీద భాధ్యత అంటే ఆరోగ్యం అనేది హక్కు అది సరుకుగా అమ్ముకోవటానికి కాదుప్రభుత్వం ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించడమే కాకుండా ప్రైవేట్ ఆసుపత్రులను కూడా నియంత్రించే విధానాలు రూపొందించాలి రోగులపై అవసరంలేని పరీక్షలు, ఆపరేషన్లు, బిల్లులు మోపితే కఠిన శిక్షలు విధించాలి ప్రతి చికిత్సకు పారదర్శక రేటు పట్టిక ఉండాలి రోగుల ప్రాణాలను కాపాడటంలో ప్రభుత్వ నిర్లక్ష్యం సమాజానికే శాపం అవుతుందిఈ దోపిడీ వ్యవస్థను ఎదుర్కొనే శక్తి యువతలోనే ఉంది సమాజపు నాడి యువత మీరు మౌనం వహిస్తే రేపు మీ కుటుంబం కూడా ఇలాగే బాధపడుతుంది కాబట్టి యువత చేయవలసిన పనులు స్పష్టంగా ఉన్నాయి విద్యాసంస్థల్లో ఆరోగ్యహక్కు మీద చర్చలు, సదస్సులు నిర్వహించి అవగాహన పెంచాలి సామాజిక వేదికలపై "ఆరోగ్యం హక్కు, వ్యాపారం కాదు" అనే నినాదాన్ని బలంగావినిపించాలి ప్రజా ఉద్యమాలు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి సేవా కార్యక్రమాల ద్వారా రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలు, మందుల పంపిణీ చేసి సేవే వైద్యధర్మం అన్న స్ఫూర్తిని సమాజంలో నింపాలి అవసరమైతే ప్రజా ప్రయోజన దావాలు వేసి ఆసుపత్రుల దోపిడీని న్యాయపరంగా అరికట్టాలి.ప్రాణం విలువ తగ్గిపోతే సమాజం విలువ కూడా తగ్గిపోతుంది వైద్యాన్ని సరుకుగా చూసే వ్యవస్థ మనుష్యత్వాన్ని మృగత్వంగా మారుస్తుంది. నాటి వైద్యులు నాడి పట్టి ప్రాణం కాపాడేవారు, నేటి వైద్యులు టెస్టులు పట్టి జేబు ఖాళీ చేస్తున్నారు అన్న వాస్తవం ప్రతి యువకుడి మనసు కలచివేయాలి ఈ దారుణ పరిస్థితిని నిలువరించగల శక్తి యువతలో ఉంది. యువతలో ప్రతి మనసులో ఒకే నినాదం రగలాలిఆరోగ్యం సరుకు కాదు, సేవే నిజమైన ధర్మం!

# గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు

**కోరుట్ల పట్టణంలో నిమజ్జనానికి సుమారు 200 విగ్రహాలు**

**కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి**



**కోరుట్ల సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కోరుట్ల పట్టణంలో శనివారం వినాయక నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావు లేకుండా పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేసారు.సుమారు 200 ల వరకు విగ్రహాలు నిమజ్జనం లో పాల్గొంటాయని మున్సిపల్, విద్యుత్ తదితర అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రశాంతంగా జరిగే విధంగా ఏర్పాటు చేశారు.ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వినాయక మండపాల నిర్వాహకులకు కోరుట్ల పోలీసులు తెలిపారు. నిర్ణీత సమయం నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు పట్టణంలోని నిమజ్జన ప్రాంతాలలోఎలాంటి సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు.వినాయక విగ్రహాలు కాలేజ్ గ్రౌండ్ నుండి నంది చౌరస్తా, కార్గిల్ చౌక్, గాంధీ రోడ్, జవహర్ రోడ్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల మీదుగా శోభాయాత్ర కొనసాగుతుంది అడుగడుగునా పోలీసులపర్యవేక్షణలో శోభాయాత్ర కొనసాగుతుంది,వినాయక మండపాల నిర్వాహకులు సంయమనం,పాటించాలని,శాంతియుతంగా నిమజ్జనోత్సవం జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.నిమజ్జనంలో పాల్గొనే నిర్వాహకులు భక్తి భావంతో పండగ నిర్వహించుకోవాలని నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరుట్ల సీఐ సురేష్ బాబు తెలిపారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-06:** పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా విద్యాశాఖ పరిధిలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు పదోన్నతుల కారణం గా హైస్కూల్ కు వెళ్లిన నేపథ్యంలో ఏర్పడిన ఖాళీలను ఆ మండల, పక్క మండలం పరిధిలో అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులచే పారదర్శకంగా సర్దుబాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్ , ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం గౌడ్ మరియు మండల విద్యాశాఖ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయికి క్రీడా పోటీలకు ఎంపికైన వివేకానంద పాఠశాల విద్యార్థులు




**సుల్తానాబాద్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ మండల స్థాయిలో జరిగిన, ఖో ఖో, కబడ్డి, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడాపోటీలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి జోనల్ స్థాయిలో జరిగే క్రీడా పోటీలో పాల్గొనే సుల్తానాబాద్ మండల జట్లకు వివేకానంద పాఠశాల విద్యార్థులు హర్షతేజ మనోజ్ కుమార్ సాహితీ గౌతమ్ లు ఎంపికైనారు. విద్యార్థుల ఎంపిక పట్ల వివేకానంద విద్యా సంస్థల చైర్మెన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ డైరెక్టర్ భూసారపు రవీందర్ డైరక్టర్ ఉమారాణి పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.కె ఇక్బాల్ అధ్యాపకబృందం హర్షం వ్యక్తం చేశారు.

# యూరియా సరఫరా లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### -రైతుల గోస పట్టించుకొని ప్రభుత్వం-ఆర్ఎఫ్సీఎల్ లో వెంటనే మరమ్మతులు చేపట్టాలి

### -ప్రశ్నించే వారిపై కేసులు -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి




**గోదావరిఖని , సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి):** రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాళ్ళ హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. యూరియా కొరతతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను నాకెంత వాటా ఇస్తావు అని అడగడం సిగ్గుచేటు అన్నారు. రామగుండంలో అరాచకపాలన సాగుతుందని, ఇసుక, మట్టి, బూడిద దందాలు నడుస్తున్నాయని, అడ్డు చెప్పిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆక్షేపించారు. గతంలో ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాల విషయంలో మోసపోయిన వారికి ఎంతమందికి డబ్బులు ఇప్పించారని, లోపాయికారి ఒప్పందం ఏమైనా జరిగిందా అని ప్రశ్నించారు. ప్లాంట్ ప్రారంభం నుండి అమ్మోనియా లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనలతో ఇబ్బందులు పడుతున్నారని, 25 రోజులుగా మరమ్మతులు చేపడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే వెంటనే అక్కడికి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చి మరమ్మతులు తొందరగా పూర్తి చేసేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు సాగునీరు అందిస్తామని, పింఛన్లు పెంచి ఇస్తామని, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రామగుండం కార్పొరేషన్ కమిషనర్ ఇటీవల అనధికార ఫ్లెక్సీలను పెట్టవద్దని ప్రకటన విడుదల చేశారని, గణేష్ నిమజ్జనంలో ప్రధాన చౌరస్తాలో అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలు పెట్టడం వెనక అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ నిర్వహించేందుకు వెనుకాడుతుందని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రైతులు బొంద పెట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. విలేకరుల ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా, నాయకులు కృష్ణస్వామి, బూరుగు వంశీకృష్ణ, మెరుగు చంద్రమౌళి, మడిశెట్టి రవీందర్, కొండ సురేష్, అనుముల కళావతి, పరుశ స్వాతి, పొన్నం రాజన్న, బోట్ల పోషం, అల్లి గణేష్, కడమండ్ల శ్రీహరి, పొన్నం రాజయ్య, నడిపల్లి సాయి, ఉదయ్, ఎండీ. అతరుద్దీన్, దువసి కార్తీక్, ప్రదీప్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, శ్రీకర్, అవినాష్ పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి భద్రతా ఏర్పాట్లు పూర్తి:జిల్లా ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణంలో శనివారం జరిగే నిమజ్జన కార్యక్రమాలకు 400 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కూడా నిమజ్జనోత్సవం ప్రశాంత వాతావరణంలో జరుగాయి నిమజ్జనం విజయవంతంగా పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిసిచాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయి. అని తెలిపారు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా పికెట్స్ ,పుష్పింగ్ పార్టీ లు ఏర్పాటు. చేశారు నిర్ణిత సమయానికి నిమర్జనం పూర్తి చేశారు గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలి అని తెలిపారు నిమార్జనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు.

# మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ సీఈవో ఏ నరేందర్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 6:** కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని పెద్దపల్లి జిల్లా పరిషత్ సి ఈ ఓ ఏ నరేందర్ శనివారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు ఎన్నికల పై పలు సూచనలు ఇచ్చారు ఈయన వెంట ఎంపీడీవో పూర్ణచందర్రావు సూపర్డెంట్ శ్రీధర్ సీనియర్ అసిస్టెంట్ రంగు రవి జూనియర్ అసిస్టెంట్ భాగ్యలక్ష్మి టైపిస్టు లక్ష్మణ్ వివిధ గ్రామాల సెక్రటరీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర గ్రహణం సందర్భంలో శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయం మూసివేత




**జగిత్యాల అర్బన్, సెప్టెంబర్06,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి దేవస్థానం పెంబట్ల కోనాపూర్ 2025 సెప్టెంబర్ 7 ఆదివారం రోజున సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు ద్వారబంధనం చేసి తిరిగి 2025 సెప్టెంబర్ 8 సోమవారం రోజున సంప్రోక్షణాది పూజ కార్యక్రమాల అనంతరం ఉదయం 08.00 గంటలకు భక్తులకు దర్శనానికి అనుమతించడం జరుగుతుంది అని ఆలయ కార్య నిర్వనాధికారి తెలిపారు భక్తులు ఇట్టి విషయాన్ని గమనించి మాతో సహకరించ గలరని కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న కాసర్ల మధుసూదన్ రెడ్డి.

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పట్టణం స్వప్న కాలనీకి చెందిన ప్రైవేట్ సీనియర్ ఉపాధ్యాయులు కాసర్ల మధుసూదన్ రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేసి, ఘనంగా శాలువతో సత్కరించారు.




సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో గురు స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాసర్ల మధుసూదన్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఉపాధ్యాయ సేవలను గుర్తించి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి సేవలను, వారి వాక్చాతుర్యాన్ని అభినందించారు. కాగా మధుసూదన్ రెడ్డికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కడం పట్ల మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థిని, విద్యార్థులు హర్షాతిరేకలు వ్యక్తం చేస్తున్నారు.

## భూ సమస్యను పట్టించుకోవడం లేదు

**- షా నగర్ రైతులు**



**రామడుగు,సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):**
తమ భూ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతికి విన్నవించినప్పటికీ మండల తాసిల్దార్ రాజేశ్వరి పరిష్కారం చూపడం లేదని షా నగర్ రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి పర్లపల్లి పోచయ్య, లచ్చయ్యలు మాట్లాడుతూ గ్రామంలో గత 40 ఏళ్ల నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని అన్నారు. షా నగర్ గ్రామంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ ఆనుకుని ప్రభుత్వ భూమిలో నుండి తమ వ్యవసాయ భూములకు 30 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం దారి ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు తమ వ్యవసాయ భూమిలోకి వెళ్లకుండా జెసిబి తో పెద్ద గొయ్యి తవ్వి ముళ్ళకంచెలు ఏర్పాటు చేశారని వాపోయారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్కు ఈనెల 29న ఫిర్యాదు చేశామని నేటికి మండల తాసిల్దార్ మాత్రం సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపించారు.తమను కొంతమంది బెదిరిస్తున్నారని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తమ సమస్యను పట్టించుకోవాలని అధికారులను కోరుతున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఎస్సై రాజును వివరణ కోరగా ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమేనని విచారణలో ఎవరు బెదిరించలేదని తేలిందని అన్నారు.అలాగే భూ తగాదాల విషయం రెవెన్యూ పరిధికి వస్తుందని అన్నారు.

## కూనారం నుండి పెద్ద రాతి పల్లి గ్రామాల వరకు తారు రోడ్డుకు 10 కోట్లు మంజూరు

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వెల్లడి**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 6:**కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామం నుండి పెద్ద రాతు పల్లి గ్రామం వరకు తారు రోడ్డు వేయడానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయించినట్లు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ శనివారం రోజున తెలిపారు ఈ నిధులు మంజూరు ఎమ్మెల్యేకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య వివిధ గ్రామాల ప్రజలు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.



# జీఎస్టీ పై మోడీ ప్రభుత్వం తీసుకున్నది సంచలన నిర్ణయం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి):** భారత ప్రభుత్వం సెప్టెంబర్ 2025లో ప్రకటించనున్న గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ ( జీఎస్టి ) రేట్ల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. శనివారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ




ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి , ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు.ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికీ ,వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ప్రధానంగాగతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు , జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం, 18 శాతం నుండి కేవలం 5 శాతం కి తగ్గిందన్నారు. టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతం కి తగ్గిందని , దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయన్నారు. హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని , మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు , సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువులపై పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారుల చేతిలో డబ్బు మిగిలి, డిమాండ్ పెరుగుతుందని , దేశీయ మార్కెట్లు మరింత ఆకర్షణీయంగా మారి, దేశీయ వస్తువులకు డిమాండ్ పెరిగి, ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు తగిన మద్దతు లభిస్తుందన్నారు. అలాగేప్రపంచ వ్యాపారాలకు భారత మార్కెట్ ఒక ఆకర్షణ గా నిలవబోతుందన్నారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ సుంకాల ప్రభావాన్ని తట్టుకోవడానికి, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తు, వినియోగదారుల పన్ను భారాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టిందన్నారు. రాబోయే కొన్ని నెలల్లో ఈ సాహసోపేతమైన సంస్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో ప్రపంచ దేశాలకు అర్థమవుతుందన్నారు. జీఎస్టీ పై సంచలన నిర్ణయం తీసుకొని , ప్రజలకు వినియోదారులకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# వేములవాడ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత



**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి ):**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో వేములవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్ ను అందించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వెహికల్ ఇంఛార్జీ సాంబాయిపల్లి శ్రీనివాసరెడ్డి శనివారం అంబులెన్స్ తోపాటు వాటికి సంబంధించిన పత్రాలను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు అంబులెన్స్ ఎంతగానో ఉపయోగప డనుందని బండి సంజయ్ గతంలోనూ వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి ఆల్ట్రాసౌండ్ మెషిన్, 2 వెంటిలేటర్స్, 2 ఫెటల్ డాప్లర్స్, సీటీజీ మెషిన్, ఇన్ఫ్యూషన్ పంప్స్, సీపీఏపీ మెషిన్, 1 అంబులెన్స్ ను అందజేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు సైతం బండి సంజయ్ పెద్ద ఎత్తున వైద్య పరికరాలను అందించారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువ గల వైద్య పరికరాలను అందించారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి పెద్ద ఎత్తున మెడికల్ ఎక్విప్ మెంట్లను అందించారు. కరోనా సమయంలోనూ వేలాదిమందికి రెమిడిసివర్ ఇంజక్షన్లను, పీపీఈ కిట్లను అందజేసి ప్రాణం పోశారు. బీజేపీ సురక్షా పేరిట వేలాది మందికి ఉచితంగా కాన్సన్ట్రేటర్స్, రక్త దానం చేశారు. త్వరలోనే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్సార్) కింద దాదాపు రూ.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందించేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశారు. అతి త్వరలోనే ఆయా పరికరాలను వేములవాడసహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు అందించనున్నారని తెలిపారు.

## నేడు కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత

**మల్యాల ,సెప్టెంబర్ 6 ,ప్రజా జ్యోతి:**
చంద్ర గ్రహం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12 30 గంటలకు కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు



తెలిపారు. గ్రహణం ముగిసిన తర్వాత సోమవారం ఉదయం పుణ్యాహవచనం సంప్రోక్షణ నిర్వహించి ఉదయం ఏడు గంటల నుంచి భక్తులకు స్వామివారిని దర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులుఈ విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు.

# ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ సకాలంలో తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్-06:** ఇసుక లభ్యత పై సర్వే రిపోర్ట్ సకాలంలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇసుక లభ్యత సంబంధించి జిల్లా సర్వే నివేదికను రెవెన్యూ శాఖ, మైన్స్ అండ్ జియాలజీ, టిజిఎండిసి, గ్రౌండ్ వాటర్, అటవీశాఖ, నీటిపారుదల శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి అక్టోబర్ 1 నాటికి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సర్వే రిపోర్ట్ ఆధారంగా లీజులు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు లభిస్తాయని, నిబంధనల ప్రకారం సర్వే రిపోర్ట్ కట్టుదిట్టంగా తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ తమకు సంబంధించిన నివేదికలను సెప్టెంబర్ 15 లోపు అందజేయాలని తద్వారా తుది నివేదిక అక్టోబర్ 1 నాటికి సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఏడి మైన్స్ శ్రీనివాస్, లావణ్య, శివయ్య, శ్రీనివాస్, బావ్ సింగ్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెప్టెంబర్-06:** వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బ తిన్న రోడ్లు, అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, త్రాగు నీటి పైప్ లైన్, పి.హెచ్.సి, ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ తీగలు స్తంభాలు మొదలగు మౌలిక వసతుల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, మన జిల్లాకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోమవారం నాటికి వరద ప్రభావిత ప్రాంతాల మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వరద ప్రాంతాల్లో చేపట్టే పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పాస్ చేయాలని కలెక్టర్ కోశాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.పి.ఓ వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్,ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డీఈవో మాధవి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాణి శ్రీ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో బీసీ విద్యార్థి సంఘం సమావేశం

**ఎన్ఈపీపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్06, (ప్రజాజ్యోతి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణన్న ఆదేశాల మేరకు శనివారం కరీంనగర్‌లో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి 2020)ను అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2020 జూలై 29న కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన ఈ విధానం, 1986 నాటి విద్యా విధానాన్ని భర్తీ చేస్తూ ప్రతి విద్యార్థికి నైపుణ్యాధారిత విద్య అందించడమే లక్ష్యంగా రూపొందించబడిందని అనిల్ యాదవ్ తెలిపారు. ఇప్పటికే తొమ్మిది రాష్ట్రాల్లో అమలు జరుగుతుండగా, తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు చట్టసభలో తీర్మానం చేయకపోవడం సిగ్గుచేటు విషయమని అన్నారు. అలాగే, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని ఎప్పుడు నియమిస్తారో స్పష్టత ఇవ్వాలని, కార్పొరేట్ విద్యా వ్యవస్థ వల్ల పేద బడుగు వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, విద్యా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ అధిక జీతాలు తీసుకుంటూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్పొరేట్ విద్యా వ్యవస్థ రద్దు చేసి, ఎన్ఈపీపై చట్టసభలో తీర్మానం జరిగేంతవరకు మా పోరాటం కొనసాగుతుంది. అవసరమైతే భవిష్యత్తులో భారీ ఎత్తున ఉద్యమాలు చేపడతాం అని హెచ్చరించారు. అనిల్ యాదవ్. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దుబ్బాసి ప్రణీత్, తిరుపతి, అల్లం అనిల్, ఎస్కే వాజిదు, సోషల్ మీడియా ఇన్చార్జి సమీర్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తపై పోలీసులకు ఫిర్యాదు

**ఇప్పటికే మూడు సార్లు యూరియా తీసుకెళ్లి ఇష్టారీతిన ఆరోపణలు**

**జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ - 06 (ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరఫరా చేసిన యూరియా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ మూడు సార్లు తీసుకెళ్లి ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సరికాదని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాఖ్యలు, వ్యక్తిగత దూషణలు చేశారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు గురువారం ఎస్సై రాహుల్ రెడ్డికి ఫిర్యాదు చేశారు ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో గోదాం వద్ద యూరియా కోసం వచ్చిన రైతుల సమక్షంలోనే అందరూ చూస్తుండగానే ఎల్లారెడ్డిపేట బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ యాదవ్ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన కాలికి తొడిగిన చెప్పును ఎత్తి చూపుతూ వ్యక్తి గత దూషణలకు దిగాడని, అతడిపై విచారణ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఆయన సీఎంను దూషించిన ఆడియో వీడియో రికార్డులను ఫోటోలను పోలీసులకు ఆయన అందజేశారని, ఎల్లారెడ్డిపేట పోలీసులు లక్ష్మణ్ యాదవ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మానుక లక్ష్మణ్ యాదవ్ ఇప్పటికే మూడు సార్లు యూరియా తీసుకెళ్లారని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం స్పష్టం చేశారు. యూరియా తీసుకెళ్తూ ఇలా ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేయడం సరికాదని పేర్కొన్నారు.

# ప్యారిస్ లేన్ వినాయక మహా మండపంలో తొలి నైవేద్యం లడ్డు వేలం




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి) :** కరీంనగర్, విద్యానగర్ పరిధిలోని ప్యారిస్ లేన్‌లో ఉమాపుత్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మహా మండపంలో నవరాత్రుల పాటు భక్తుల పూజలు అందుకున్న వినాయకుని తొలి నైవేద్యం శనివారం లడ్డు ప్రసాదాన్ని వేలం వేశారు. ఈ వేలంలో మేనేని సందీప్ రావు, సుస్మిత దంపతులు రూ.30,616కు లడ్డు ప్రసాదాన్ని చేజిక్కించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమాపుత్ర ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోట సతీష్ కుమార్, రజనీ దంపతులు, రవికుమార్, లక్ష్మణ రాజు, వేంకటేశ్వర్లు, రాములు, అఖిల్, ప్రణయ్, రాజిరెడ్డి, స్తంభంకాడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా త్రాగునీరు

**– కోతి రాంపూర్ 9వ డివిజన్ లో రహదారి మధ్యలో పైప్ లైన్ ధ్వంసం - మరమ్మత్తుల చర్యలు చేపట్టాలి**

**- సంబంధిత అధికారులు స్పందించాలి**

**కరీంనగర్ సెప్టెంబర్ 06 ప్రజాజ్యోతిః** కరీంనగర్ పరిధిలోని 9వ డివిజన్ లో శివాంజనేయ కాలనీ సీసీ రోడ్డు మధ్యలో ఉన్నటువంటి పైప్ లైన్ లీకేజ్ అవ్వడం వలన త్రాగునీరు వృధాగా పోతుందని స్థానికులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు రోజులు వారాలు గడుస్తున్న కూడా అధికారులు ఈ సమస్యపై పట్టించుకున్న దాఖలు లేవని వారు ఈ సందర్భంగా వాపోతున్నారు ఈప్పటికైనా వృధాగా పోతున్న త్రాగునీటి సమస్య పై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఈ సందర్భంగా కోరుతున్నారు.



## గంగమ్మ ఒడికి గణపయ్య

**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రెండో వ రోజు కొనసాగుతున్న నిమజ్జనం**

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 6:( ప్రజా జ్యోతి):**తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుతున్నాడు. శుక్రవారం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం రెండో రోజు తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుండే పెద్ద ఎత్తున గణనాథులు నిమజ్జనానికి సిద్ధమయ్యాయి. శుక్రవారం కన్నా శనివారమే పెద్ద ఎత్తున వినాయకులు నిమజ్జనానికి తరలి రావాల్సి ఉందని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తయ్యేందుకు పోలీస్, మున్సిపల్, రెవెన్యూ,మెడికల్ %డ%హెల్త్, ఫైర్, ఎలక్ట్రిసిటీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. కాగా ఆదివారం తెల్లవారుజామున ఆరు గంటల వరకు నిమజ్జన ప్రక్రియ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



## వైభవంగా గణనాథుని శోభాయాత్ర



**కోనరావుపేట: సెప్టెంబర్.06(ప్రజా జ్యోతి):**
వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో గణనాథుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు పురోహితులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో ఊరేగించారు నిమజ్జనోత్సవం లో భాగంగా కోలాటాలతో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం చేశారు.

# ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**మర్రిమడ్ల నందు గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ను ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి**





**కోనరావుపేట: సెప్టెంబర్.06(ప్రజా జ్యోతి):** ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి స్థాయిలో నేడు కొనరావు పేట మండలంలో జరుగుతున్న ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తక్కువ సమయంలో క్రీడ పోటీల నిర్వహణకు మంచి ఏర్పాటు చేసిన అధికారులను సిబ్బందిని మంత్రి అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నేడు 1200 మంది పైగా విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నాయని అన్నారు . ఇండోర్ ఔట్ డోర్ క్రీడా పోటీలను ప్రణాళిక ప్రకారం పక్కగా నిర్వహించాలని అన్నారు.పిల్లలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా క్రీడా పోటీలు నిర్వహించాలని అన్నారు. నిబంధనలు ప్రకారం పోటీలు నిర్వహించాలని తెలిపారు ఏకలవ్య పాఠశాలలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని , తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత 740 కోట్ల రూపాయలు గిరిజన గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేశామని అన్నారు. ప్రభుత్వ విప్ కోరిక మేరకు గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణానికి అదనంగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదలకు మంచి విద్యా అందించాలని లక్ష్యంతో గురుకులాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. గురుకుల లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని, అనేకమంది కలెక్టర్,ఎస్పీ లాయర్లు డాక్టర్లు ఇంజనీర్లు వంటి గొప్ప స్థానాలకు ఎదిగారని అన్నారు.దేశం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచన ప్రకారం పిల్లలంతా కళలు కన్ని వాటిని సాకారం చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, గురుకులాలో ఉపాధ్యాయులు చెప్పే మాటలు పాటించాలని అన్నారు. చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.ఉపాధ్యాయుల అంతర్గత బదిలీలు, పదోన్నతుల కల్పన, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల, ప్రతి నియోజకవర్గ పరిధిలో 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ ల ద్వారా ప్రత్యేక నైపుణ్యా శిక్షణ అందించడం అనేక కార్యక్రమాలను విద్యాశాఖలు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ముందుకు పోవాలని అన్నారు. క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందని క్రీడాకారులకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత అందిస్తుందని అన్నారు. గద్దవరం నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాలకు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, మనకు 9 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు మంత్రి వర్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేములవాడకు మరో 10 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విద్యార్థులంతా ఉత్సాహంతో పాల్గొనాలని, మన రాష్ట్రం నుంచి అధికంగా క్రీడాకారులు ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు ఆడే సమయంలో గెలవక పోవడం ముఖ్యం కాదని పాల్గొనడం చాలా కీలకమని, క్రీడల వల్ల విద్యార్థులకు మంచి క్రీడా స్ఫూర్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీల సందర్భంగా విద్యార్థులందరికీ మంచి ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడ పోటీల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈఎంఆర్ఎస్ సెక్రటరీ సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ, 5వ జాతీయ ఈఎంఆర్ఎస్ స్పోర్ట్స్ సెలక్షన్ మీట్ నేడు జరుగుతుందని, ఇందులో 300 మంది క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేసిన క్రీడాకారులు అనేక పతకాలు సాధించడం జరిగిందని అన్నారు.నేడు రాష్ట్రంలోని 23 ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుంచి 1200 బాలికలు వచ్చారని, 16 రకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని, గెలవడం ఓడటం సహజమని, క్రీడలలో పాల్గొనడం చాలా ముఖ్యమని అన్నారు. ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన మాలావత్ పూర్ణ మాట్లాడుతూ, గురువుల పాఠశాలలో చదువుకున్న తాను ఎవరెస్ట్ శిఖరం అధిరోహించడం జరీగిందని అన్నారు. మనం ఎటువంటి పరిస్థితుల్లో ఉన్నా మనం నిర్దేశించుకున్న మంచి లక్ష్యం సాధన కోసం కృషి చేస్తే సమాజం మొత్తం మనకు సహకారం అందిస్తుందని అన్నారు. లక్ష్యం దిశగా మొదటి అడుగు వేయడం చాలా కీలకమని అన్నారు. మనం ఏదైనా సాధించాలి అనుకుంటే కంఫర్ట్ జోన్ నుంచి బయటకు రావాలని అన్నారు. అనంతరం మంత్రి , విప్, జిల్లా కలెక్టర్ లను స్కూల్ యాజమాన్యం సన్మానించారు కబడ్డీ క్రీడ పోటీలను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాజు వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, ఆర్డిఓ రాధా బాయి , విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ లు, పి ఈ టి లు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేలంపాటలో గణపతి లడ్డు

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ (6 ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిల్లో వేణుగోపాలస్వామి దేవాలయం గణపతి నవరాత్రులు లో భాగంగా శనివారం సాయంత్రం గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం లో గణనాథుని ,లడ్డులు వేలంపాట లో గొల్లపల్లి వాస్తవ్యులైన ఇండస్ట్రియల్ పారిశ్రామికవేత శాతాన్ని రాజిరెడ్డి మొదటి లడ్డు ని 11,116 రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు.గుర్రాల చంద్రమోహన్ రెడ్డి 316 రూపాయలకు వేలంపాటలో



దక్కించుకున్నారు.వారికి ఆలయ కమిటీ సన్మానించి లడ్డును అందజేశారు.

# సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడిన కేటీఆర్

- జేఎన్టీయూ విసి, సాంకేతిక విద్య కమిషనర్ తో మాట్లాడిన కేటీఆర్
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచన
- రాష్ట్ర ప్రభుత్వం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం శాశ్వత భవనాల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరగతులకు ఆటంకం లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, జేఎన్టీయూ విసి

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి):** స్థానిక ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిరిసిల్లలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ హయాంలో ప్రారంభించిన జేఎన్టీయూ సిరిసిల్ల ఇంజనీరింగ్ కాలేజీకి అవసరమైన శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేములవాడలోని డిగ్రీ కాలేజీలో కొనసాగుతున్న ప్రస్తుత తాత్కాలిక తరగతి గదులకు తాళం వేయడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన వార్తను ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేటీఆర్ వెంటనే రంగంలోకి దిగారు. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డితో పాటు, సాంకేతిక విద్యా కమిషనర్ను ఫోన్ చేసి మాట్లాడారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని, త్వరగా శాశ్వత భవనాలకు అనుమతులుఇచ్చిపనులుప్రారంభించాలనిసూచించారు.అంతవరకు ప్రస్తుతం నడుస్తున్న తీరుగానే స్థానిక అగ్రహారంలోని డిగ్రీ కాలేజ్ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంటనే కాలేజీతో అవసరమైన ఒప్పందం చేసుకొని పెండింగ్లో ఉన్న అద్దె బకాయిలను చెల్లించేలా చూడాలని కోరారు. ఈ అంశంలో సానుకూలంగా స్పందించిన టెక్నికల్ ఎద్యుకేషన్ కమిషనర్ వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించడంతోపాటు తరగతులకు ఎలాంటి అంతరాయం లేకుంటే విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం 2021లో సిరిసిల్లలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేసింది. దీని కోసం రూ.402 కోట్లు కేటాయించారు. మొదటి విద్యా సంవత్సరంలో 360 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభించారు. ప్రస్తుతం సుమారు 1032 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 700 మందికి హాస్టల్ వసతి కూడా కల్పించారు. కొత్త భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు డిగ్రీ కాలేజీలో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే, కాలేజ్ కమీషనర్ నుంచి తాత్కాలిక వసతి పొడిగింపు ఉత్తర్వులు రానందున, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ తరగతి గదులకు తాళం వేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాన్ని తెలుసుకున్న కేటీఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలు, టీచింగ్ మరియు వసతికి సంబంధించిన ఈ సమస్యను పరిష్కరించడానికి జేఎన్టీయూ అధికారులు జులైలోనే కాలేజ్ కమీషనర్ను ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదు, వెంటనే ఈ అంశంలో తగిన అనుమతులు ఆదేశాలు స్థానిక డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కు ఇవ్వాలని కేటీఆర్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 2023లోనే మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల స్థలం కేటాయించినందున, అక్కడ త్వరగా శాశ్వత భవనాల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు తక్షణమే దృష్టి సారించి విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ అంశంలో వందలాది విద్యార్థుల సమస్యలపై వేగంగా స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడిన కేటీఆర్ కి విద్యార్థులు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

**హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వెల్లడి**

**మూడు గ్రామాల్లో పనుల జాతరలో అభివృద్ధి పనులను సమీక్షించిన కాంగ్రెస్ నాయకులు**



**చిగురుమామిడి సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం,రామంచ,చిన్నముల్కనూర్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ కుతుబుద్దీన్,వంటకాల సంపత్ రెడ్డిలతో కలిసి గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, అంగన్వాడీలు స్కూల్,కిచెన్ షెడ్లు, అదనపు భవనాలు,సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్,గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసీలు పలు అభివృద్ధి పనులు,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొడిగె పరశురాములు.ఎండి కుతుబ్దీన్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఉపాధ్యక్షులు పచ్చిమట్ల జగన్,అందె సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ జిల్లెల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మహిళ నాయకురాలు పచ్చిమట్ల లక్ష్మి,ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు దొబ్బల భిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య ,పీచు మల్లారెడ్డి, ఎలగందుల లక్ష్మణ్,నరాల రాజయ్య,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వడియాల సుధాకర్ రెడ్డి, తేలు వెంకన్న,తాజా మాజీ ప్రతినిధులు శ్రీమూర్తి రమేష్, సాంబారి బాబు,చీల లక్ష్మారెడ్డి, ఏలేటి రవీందర్ రెడ్డి,ముస్కుల ప్రభాకర్ రెడ్డి,గజ్జెల రాములు,బాలకృష్ణ చారి,కవ్వంపల్లి సంజీవ్,కత్తా తిరుపతి,బొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్,బద్దం నారాయణరెడ్డి ,వరుగాల ఐలయ్య,దొబ్బల బాబు,మాతంగి రమేష్ ,ఇరుకుల ఆనంద్,మల్లెల స్వామి,ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్ గౌడ్,నాయకులు పైడిపల్లి శ్రీనివాస్,గుడిసె ఓదెలు,జిల్లాల రాజిరెడ్డి,పర్షారాములు మల్లయ్య,ముదుగంటి మల్లారెడ్డి,బోయిని గణేష్ ,ఎండీ. రసూల్ ,శ్రీరాముల చారి,నాగరాజు,రాములు,కొండ కనుకాయ్య,వెల్లంది వేణుగోపాల్,దిబ్బల తిరుపతి,పైసా లచ్చయ్య ,గుడిసె మల్లికార్జున్,ఆంజనేయులు,ముల శ్రీనివాస్,గట్టు శ్రీనివాస్,పైసా సంజీవ్, అటుకుల సంపత్ రెడ్డి మునేటి జైపాల్ రెడ్డి,మద్రి శ్రీను,బొద్యల సతీశ్,పందిపెల్లి శ్రీను,మరెళ్ళ స్వామి,జంగం శేకర్, యండి.రజాక్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడికి 6,500 ఆర్థిక సహాయం



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ ఆరు:** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ తెలంగాణ ఉద్యమకారుడు పాల కాని కనుకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు మృతుడి కుటుంబాన్ని తోటి ఉద్యమకారులు శనివారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఆర్థిక సహాయంగా 6,500 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు డాక్టర్ జనగామ రవి తదితరులు ఉన్నారు.

## గణేష్ నిమజ్జనం వేల కరెంటు కోత

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శనివారం గణేష్ నిమజ్జన ఉత్సవాలు త్వరలో అయ్యాయి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి గాంధీ ఏరియా ప్రాంతంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు అనేకమంది భక్తులు ప్రజలు వచ్చి శ్రద్ధతో కార్యక్రమాలను తిలకించారు కరెంటు కోత తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు




**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో శనివారం వినాయక నిమజ్జనం సాగుతున్న వేళ గాంధీ ఏరియా ప్రాంతంలో కార్యక్రమాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందింపజేశాయి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగాకొనసాగాయి.

## సుద్దాల కారోబార్ అనారోగ్యంతో మృతి



**కోనరావుపేట: సెప్టెంబర్.06(ప్రజా జ్యోతి):** మండలంలోని సుద్దాల గ్రామంలో గత 30 సంవత్సరాలుగా కరోబార్ గా విధులు నిర్వహిస్తు ఎన్నో సేవలు అందించిన బోయినపల్లి దేవయ్య అనారోగ్యంతో ఈరోజు మృతి చెందాడు అనారోగ్యంతో తీవ్ర అవస్థలు పడి కిడ్నీలు చెడిపోవడంతో మృతి చెందాగ ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్యతో చరవాణి ద్వారా పరామర్శించి అతని యొక్క పవిత్రమైన ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపరు దహన సంస్కారాలలో మాజీ సర్పంచులు మాజీ మాజీ ఉప సర్పంచ్లు విద్యా కమిటీ చైర్మన్ లు గ్రామ ప్రజలు కన్నీటి వీడ్కోలు తో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి):** నేటి బాలలను రేపటి భావి పౌరులుగా ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలో కొత్తపల్లి స్వాగత్ ఫంక్షన్ హాలులో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నైతిక విలువలు బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల టీచర్లు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. మమ్మల్ని సంప్రదిస్తే ప్రభుత్వం తరఫున ప్రైవేటు పాఠశాలల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్వీ ఆర్) లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని సూచించారు. డీఈఓ చైతన్య జైనీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియం గా మార్చాలి

**విద్యార్థులకు ఉపయోగపడేలా మ్యూజియంను తీర్చిదిద్దాలి**

**వారంలోగా పాఠశాల తరగతులను నూతన భవనంలోకి తరలించాలి- కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి):** ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియంగా విద్యార్థులకు ఉపయోగపడేలా ఆధునికంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు కేటాయిస్తామని. పారదర్శకంగా సద్వినియోగం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని పురాతన ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగుతున్న సైన్స్ మ్యూజియంను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పురాతన పాఠశాల తరగతులను పక్కనున్న నూతన భవనంలోకి వారం రోజుల్లోగా తరలించాలన్నారు. ప్రస్తుతం అక్కడే కొనసాగుతున్న డీసీబీ (ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం) కార్యాలయం మరోచోటకు, ఓపెన్ స్కూల్ కేంద్రం సీతారాంపూర్ లోని ఎంపీపీఎస్ పాఠశాల సమీప భవనంలోకి తరలించాలన్నారు. ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియం కలియ తిరుగుతూ మినీ ప్లానిటోరియం, డైనోసారోస్, ఇతర సైన్స్ పరికరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పురాతన పాఠశాల భవనాన్ని పూర్తిగా సైన్స్ మ్యూజియానికే కేటాయించాలన్నారు. సైన్స్ మ్యూజియంలో రోబోటిక్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆర్ట్ %ఎ%క్రాఫ్ట్ కంప్యూటర్ ల్యాబ్ కోసం ప్రత్యేక గదులు, విద్యార్థుల కోసం సెమినార్ హాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించకుండా సకాలంలో మరమ్మత్తులు చేపట్టి పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అశోక్ , జిల్లా సైన్స్ అధికారి జైపాల్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



# పట్టణాలలో పాలన సమర్థవంతంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని , సుల్తానాబాద్ మున్సిపాలిటీ ల పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 06:** పట్టణాలలో పాలన సమర్థవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం మంథని , సుల్తానాబాద్ మున్సిపాలిటీ ల పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో రోడ్లపై పశువులు ఉండకుండా గోశాలలకు తరలించాలని, కోతుల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన విద్యుత్ స్తంభాలు లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణాలలో నివసించే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా నీటి సరఫరా చేయాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా రోడ్లపై ఎలాంటి చెత్త లేకుండా చూడాలని, వీధి కుక్కలు పందులను ఊరికి దూరంగా తరలించాలని అన్నారు. పట్టణ ప్రణాళిక విభాగంలో భాగంగా ఎటువంటి ఆక్రమణలు రోడ్లపై లేకుండా చూడాలని, అనుమతి లేని నిర్మాణాలను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటి పన్ను ఆస్తి పన్ను డిడ్డెన్ ప్రకారం 100% వసూలు చేయాలని , పట్టణాల్లోని మురికి కాలువలు, నాళాలలో సిల్టును పూర్తిస్థాయిలో తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి , అమృత్ 2.0 క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు మంథని వెంకన్న, సుల్తానాబాద్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ చివరి నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆయిల్ ఫామ్ లో డ్రిప్ సౌకర్యం యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ పంట సాగు తదితర అంశాల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), సెంటర్ 06:** సెప్టెంబర్ చివరి నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగు, పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు మనం 350 ఎకరాల లక్ష్యం మాత్రమే పూర్తి చేశా అన్నారు. సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో కనీసం 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా చూడాలని అన్నారు 10 ఎకరాల పైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కల తో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు. డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్ తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి మహేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. –

# జిఎస్టి తగ్గింపు సామాన్యులకు గొప్ప వరం

**- బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్**

**రామడుగు, సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):** జీఎస్టీ తగ్గింపు సామాన్యులకు గొప్ప వరమని బిజెపి మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు పై నాయకులు వర్షం వ్యక్తం చేస్తూ శనివారం మోడీ, బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు సామాన్యులకు కాస్త ఉపశమనం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్,శక్తి కేంద్ర ఇంచార్జ్ రవీందర్,తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించాలి

**కలెక్టర్ సత్యప్రసాద్**





**కొడిమ్యాల,సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటిస్తూ,సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు.శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఒపి,ఐపీ సేవలు,ల్యాబ్ రికార్డ్స్ పరిశీలించారు.ఫార్మసీ లో రోగులకు అవసరమైన మందులు ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఆసుపత్రిలో సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని,సమయ పాలన పాటించాలనీ ఆదేశించారు.ఆయన వెంట ఆర్డీవో మధుసూదన్,ఏపీఆర్వో లక్ష్మణరావు,ఎంపీడీఓ స్వరూప, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ విజయ్ శంకర్ ఝూ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట/ప్రజాజ్యోతిః** యంసిపిఐ(యు) మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితులు కామ్రేడ్ విజయ్ శంకర్ ఝూ మృతి ప్రజా ఉద్యమాలకు,ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈ రోజు నర్సంపేట ఓంకార్ భవన్ లోఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాజస్థాన్ కోటా తల్వాండిలో తన 88 సంవత్సరాల వయస్సులో వృద్దాప్యంతో అమరత్వం పొందిన పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నేత కామ్రేడ్ విజయ్ శంకర్ ఝూ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ విజయ్ శంకర్ ఝు కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే రాజస్థాన్ రాష్ట్ర పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ మోహన్ పునామియాతో కలిసి కీలకమైన బాధ్యతలు నిర్వహించిన గొప్ప మార్క్సిస్ట్ నాయకుడని ఉన్నారు. కామ్రేడ్ ఓంకార్ చూపిన బాటలో బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కష్టజీవుల పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధననే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఐక్య ప్రజానాట్యమండలి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుద పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి కొత్త కొండ రాజమౌళి కేశెట్టి సదానందంఐ ఐతమ్ నాగేష్ మాలోత్ మల్లికార్జున్ ప్రభాకర్ ఓదేలు దాసు కుమారస్వామి నరసయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి వద్ద ప్రత్యేక పూజలు చేసిన జడ్జి డా. కంచ ప్రసాద్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ అన్నారు. శనివారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని మహంకాళి దేవాలయం వద్ద శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ తన మిత్రులతో కలిసి గణపతి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కంచ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నవరాత్రి ఉత్సవాలను చాలా వైభవంగా నిర్వహించారని, నిమజ్జన కార్యక్రమాన్ని కూడా మహారాష్ట్ర లోని జాల్నా నగరం నుండి వచ్చిన కళాకారులతో వివిధ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించడం అభినందనీయమని ఇంత ఘనంగా నిర్వహించిన శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ప్రతినిధులను డాక్టర్ కంచ ప్రసాద్ అభినందించారు. పూజలో సబ్ రిజిస్ట్రార్ శివారపు సురేష్ బాబు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, స్థానిక పెద్దలు దామెరకొండ కరుణాకర్, బుక్క సతీష్ కుమార్, శంకేసి గణేష్, ఎం బుచ్చిబాబు లతోపాటు శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కందగట్ల జీవన్ కుమార్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, తివారి మహేష్, శంకేసి వేణు, కందగట్ల అభిరామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 51 వ డాక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్, తెలంగాణ సర్కిల్ ఈనెల 17వ తేదీన 51వ డాక్ అదాలత్ ను నిర్వహిస్తున్నందున హనుమకొండ పరిధిలోని ప్రజలు తపాలా శాఖకు సంబంధించిన ఫిర్యాదులు అందచేయాలని హనుమకొండ డివిజన్ పోస్ట్మాస్టర్ జనరల్ సహాయ సంచాలకులు కే శ్రీకాంత్ తెలిపారు. జనగామ జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను ఈ నెల 8వ తేదీలోగా అట్టి ఫిర్యాదుల వివరాలను కవరులో పెట్టి కవర్పై 51 డాక్ అదాలత్ అని తప్పక వ్రాయాలని, కే. శ్రీకాంత్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్, హైదరాబాద్- 500001 అను చిరునామాకు పోస్ట్ ద్వారా పంపించాలన్నారు. అట్టి ఫిర్యాదులను ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు గూగుల్ మీట్ ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు.

## 19మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**-ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండల విద్యాధికారి జి.రాము**



**సంగెం,సెప్టెంబర్06(ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యాధికారి జి.రాము సన్మానించారు.గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నుండి అంజీవర్ధన్ రెడ్డి(లోహిత), సర్కిల్ అసిస్టెంట్ల నుండి వి.కొమురయ్య(సంగెం),బి.బాబురావు(లోహిత),కే.వాసుదేవరెడ్డి(గవిచర్ల), రామచంద్రం(వెంకట్రాంపూర్),ఎన్.సుస్మిత(ఎల్గర్ రంగంపేట),కే.నీలిమ(కేజీబివి),ఎస్.విజయ(తిమ్మాపురం),పి.రవీందర్(తీగరాజుపల్లి),కమరున్నిసాబేగం(నార్లవాయి),వి.ఎం.రమాదేవి(ఎల్ ఎల్ తండా),ఎన్.భావన(పల్లార్గుడా),డా.కిషోర్(గవిచర్ల),ప్రవీణ్ కుమార్(షాపూర్) ,కే.జానా(సంగెం),సిఆర్పిల నుండి శ్రీధర్,సరిత,ప్రైవేట్ పాఠశాలల నుండి ఎన్.మంజుల,ఎం.కృష్ణలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయ,నరసింహచారి,సారంగపాణి,వివిధసంఘనాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**- ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల పలు వినాయక మండపములను ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ బాధ్యులు సందర్శించి గణేష్ మండప నిర్వాహకులకు చిరు “జ్ఞాపిక” లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం సంతోషకరం అని రాబోయే రోజుల్లో సనాతన ధర్మాన్ని విశిష్టతను రాబోయే తరాలకు తెలియచేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకేఆర్ భాధ్యులు తాళ్లపెల్లి అర్జున్, అరె కార్తీక్, బక్కి రంజిత్ తదితరులు పాల్గొనడం జరిగింది.